సాక్షి సూర్యాపేట

ఆదివారం । 2 । ఏప్రిల్ । 2023



అవినీతి, లంచగొండి పార్టీ బీజేపీ
కేంద్రంలోని బీజేపీ అవినీతి, లంచగొండి పార్టీ అని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ విమర్శించారు. - 10లో



అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి
ఏబీవీపీ జాతీయ మాజీ కార్యదర్శి కడియం రాజు అకాల మరణం తీరని లోటు అని బండి సంజయ్ అన్నారు. - 10లో

గరిష్ఠం/కనిష్ఠం
37°/25°

వాతావరణం
ఆకాశం నిర్మలంగా ఉంటుంది. మధ్యాహ్నం ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది.



న్యూస్‌రీల్

విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి



కళావేదికను ప్రారంభిస్తున్న డీఈఓ అశోక్

సూర్యాపేట రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ సూచించారు. మండల పరిధిలోని టేకుమట్ల ప్రభుత్వ పాఠశాలలో బిగ్ హెల్ప్ సంస్థ మాజీ ప్రధాన కార్యదర్శి జవహర్ జ్ఞాపకార్థం రూ. 2.10లతో నిర్మించిన కళావేదికను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బిగ్‌హెల్ప్ సంస్థ చేయూత నివ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిండిగ పద్మ, ఎంపీటీసీ చింత అలివేలు, లోహిత, మధుసూదన్, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు రెడ్యానాయక్, పద్మలీల, మల్లేష్, రామలింగారెడ్డి, ఉపేందర్, అరుంధతి, శోభబాయి, జయమ్మ, ప్రగతి డైరెక్టర్లు నాగన్న, సుధీర్‌కుమార్, యాదయ్య, కోటేశ్వర్‌రావు, దుర్గం వెంకటయ్య పాల్గొన్నారు.

మహిళలు రాజకీయాల్లో రాణించాలి



తిరుమలగిరిలో మాట్లాడుతున్న మహిళా మోర్చా రాష్ట్ర ఇన్‌చార్జి నదియాశ్రీనివాసన్

తిరుమలగిరి (తుంగతుర్తి) : మహిళలందరూ రాజకీయాల్లో రాణించాలని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి, తెలంగాణ మహిళా మోర్చా ఇన్‌చార్జి నదియా శ్రీనివాసన్ కోరారు. శనివారం తిరుమలగిరిలో ఆ పార్టీ నియోజకవర్గ మహిళా మోర్చా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలన్నింటినీ మహిళలందరికీ వివరించాలన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మహిళలను నిర్లక్ష్యం చేస్తోందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు శకుంతల, పరిణితి, లక్ష్మి, ప్రమీల, వరలక్ష్మి, పేరాల పూలమ్మ, శోభారాణి, నియోజకవర్గ ఇన్‌చార్జి కడెం రామచంద్రయ్య, జ్యోతి, లక్ష్మి, మమత, మంజుల పాల్గొన్నారు.

ప్రజా సంపదను దోచిపెడుతున్న మోదీ



మాట్లాడుతున్న మట్టిపెల్లి సైదులు

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట) : ప్రజా సంపదను ప్రధాని నరేంద్ర మోదీ.. కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నాడని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు ఆరోపించారు. సీఐటీయూ, రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన జీపు ప్రచార జాతా శనివారం మండల పరిధిలోని కోటపహాడ్, తుమ్మలపెన్‌పహాడ్, దాచారం, ఏపూరు గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు చేసిన ఏ ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేకపోయిందన్నారు. కార్మిక వర్గం సాధించుకున్న అనేక హక్కుల్ని ప్రభుత్వం కాలరాసే విధంగా పార్లమెంట్‌లో చట్టాలు చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, సీఐటీయూ శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి, మండల కన్వీనర్ యాతాకుల వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బోయిళ్ల సాంబయ్య, కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి బెల్లంకొండ ఇస్తారి, ఎరుకల సైదులు, పెండెం కృష్ణ పాల్గొన్నారు.

230 ఎకరాల్లో పంట నష్టం

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన అకాల వర్షానికి 230 ఎకరాల్లో మొక్కజొన్న, వరి పంటలకు నష్టం వాటిల్లింది. దొండపాడు, వజినేపల్లి, గుడిమల్కాపురం, చింత్రియాల, తమ్మారం తదితర గ్రామాల్లో 150 ఎకరాలకు పైగా మొక్కజొన్న పంట నేలకొరిగింది. దాదాపు 80 ఎకరాల్లో వరిచేలు నేలవాలాయి. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.



చింత్రియాలలో ఈదురుగాలులకు నేలకొరిగిన మొక్కజొన్న చేను

‘డబుల్’ లొల్లి



ఆకుపాములలో రహదారిపై ధర్నా చేస్తున్న దరఖాస్తుదారులు, నాయకులు

- ఆకుపాములలో వివాదాస్పదంగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీ
- అనర్హులకు కేటాయించారని దరఖాస్తుదారుల ఆందోళన
- గ్రామ పంచాయతీకి కంప వేసి ధర్నా



గ్రామపంచాయతీ గేటుకు కంప వేసిన దరఖాస్తుదారులు

మునగాల: మండలంలోని ఆకుపాముల గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీ వివాదాస్పదంగా మారింది. అనర్హులకు ఇళ్లు కేటాయించారని ఆరోపిస్తూ పలువురు దరఖాస్తుదారులు రెండు రోజులుగా ధర్నాలు, రాస్తారోకోలతో నిరసన వ్యక్తం చేస్తున్నారు. శనివారం పంచాయతీ కార్యాలయానికి తాళం వేసి గేటుకు అడ్డంగా కంపవేసి ధర్నాకు దిగారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆకుపాముల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం 40 డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించింది. వీటి కోసం 70 మంది దరఖాస్తు చేసుకున్నారు. లబ్ధిదారుల ఎంపిక కోసం శుక్రవారం కోదాడ శివారులో గత లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో పోలీస్ పహారాలో ఆర్డీఓ సమక్షంలో డ్రా తీశారు. అయితే ఎంపిక సమయంలో దరఖాస్తుదారులు, గ్రామసర్పంచ్ మినహా మిగతా ఎవరినీ లోపలికి రానివ్వకుండా అధికారులు, అధికార పార్టీ నాయకులు కుట్రలు పన్ని ఎకరం, రెండెకరాల భూమి ఉన్న వారికి, సొంత ఇల్లు ఉన్న వారిని ఎంపిక చేశారని, భూమి, ఇళ్లు లేని నిరుపేద లబ్ధిదారులు శుక్రవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. తమకు న్యాయం చేయాలంటూ తిరిగి శనివారం పలువురు దరఖాస్తుదారులు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ధర్నాకు ఉపక్రమించారు. వీరికి పలు బీసీ వర్గాల నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీ మద్దతు పలికింది. సుమారు గంట పాటు రాస్తారోకో నిర్వహించడమే కాక గ్రామపంచాయతీ కార్యాలయానికి తాళం వేసి గేటుకు పూర్తిగా కంప అడ్డువేశారు. ఈ సందర్భంగా పలువురు దరఖాస్తుదారులు మాట్లాడుతూ కులాల వారీగా రిజర్వేషన్ల ప్రకారం ఎంపిక చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా బీసీ వర్గాల వారికి తీరని అన్యాయంచేశారని ఆరోపించారు. గ్రామంలో నిర్మించిన ఇళ్లను అర్హులైన నిరుపేదలకు ఇచ్చేదాకా పోరాటం ఆగదని, తిరిగి గ్రామంలో ప్రజల సమక్షంలో అర్హులైన వారిని ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.

లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు



ఆకుపాములలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయి. పోలీసుల పహారాలో రహస్యంగా ఎంపిక చేయడంలో అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. ఈ విషయమై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి అర్హులైన వారికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతాం.
–పోలంపల్లి సుధాకర్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు , ఆకుపాముల

అనర్హులను ఎంపిక చేశారు



గ్రామంలో భూమి, ఇళ్లు లేని నిరుపేదలు ఎంతో మంది ఉండగా అధికారులు కుట్రపూరితంగా అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై అనర్హులను ఎంపిక చేశారు. ఎంపికలో బీసీ వర్గాలకు తీరని అన్యాయం జరిగింది. తిరిగి అర్హులను ఎంపిక చేయాలి.
– దాసరి పద్మ, దరఖాస్తుదారురాలు , ఆకుపాముల

అధికార పార్టీవారికే ఇస్తున్నారు



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్ల పథకంలో శాస్త్రీయత కొరవడింది. అర్హులైన లబ్ధి దారులను గుర్తించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం చెందింది. అధికార పార్టీ కార్యకర్తలకే డబుల్‌బెడ్ రూం ఇళ్లు కేటాయిస్తున్నారు. ఎంపికలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి న్యాయం చేయాలి.
– పందిరి నాగిరెడ్డి, కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు

ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి

- అంగన్‌వాడీల్లో ఫ్యాన్లు లేక అవస్థలు
- అద్దెభవనాల్లో సరైన సౌకర్యాలులేక చిన్నారుల ఇబ్బందులు



నాగారంబంగ్లాలో అద్దె భవనంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రం

నాగారం: అద్దెభవనాలు.. ఇరుకుగదులు.. అరకొర వసతులు.. వెరసి అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు ఇబ్బందులు తప్పడంలేదు. వేసవి కావడం.. రోజురోజుకూ పెరుగుతున్న ఎండలకు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కొన్ని కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం లేకపోగా, మరికొన్నింటిలో ఫ్యాన్లు లేవు.

614 కేంద్రాలు అద్దె భవనాల్లోనే..
మహిళా, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 23 మండలాల్లో ఐదు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాలున్నాయి. వీటి పరిధిలో 1,126 ప్రధాన, 83 మినీ కేంద్రాలు కలిపి మొత్తం 1,209 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 53,151 మంది చిన్నారులు విద్యనభ్యసిస్తున్నారు. గర్భిణులు 7,616 మంది, బాలింతలు 6,463 మంది ఉన్నారు. 1,209 అంగన్‌వాడీ కేంద్రాల్లో కేవలం 303 కేంద్రాలకు మాత్రమే పక్కా భవనాలు ఉన్నాయి. మరో 42 భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి. 292 కేంద్రాలు రెంట్‌ఫ్రీ భవనాల్లో(ప్రభుత్వ పాఠశాలలు, కమ్యూనిటీ భవనాలు, జీపీల్లో) ఉచితంగా కొనసాగుతుండగా మిగతా 614 కేంద్రాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. కేంద్రాల్లో పౌష్టికాహారం తప్పితే ఎలాంటి వసతులు కనిపించడం లేదు. పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య అందించేందుకు ఏటా కేంద్రాలకు ఆట వస్తువులు అందిస్తున్నారు. వాటిని వినియోగించడానికి అనువైన స్థలం, భద్రపర్చడానికి చాలా చోట్ల జాగా లేదు. చిన్న, చిన్న గదులు ఉండటంతో ఇటు పిల్లలను ఆడించడం, వస్తువులను భద్రపర్చడం అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు కష్టంగా మారింది.

ప్రతిపాదనలు పంపించాం



జిల్లాలో 42 అంగన్‌వాడీ కేంద్రాల పక్కా భవనాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అవసరం ఉన్నచోట పక్కా భవనాల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం.
– జ్యోతిపద్మ, డీడబ్ల్యూఓ, సూర్యాపేట.

అరకొర వసతులతో అవస్థలు..
తల్లీబిడ్డ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో అరకొర వసతులతో లబ్ధిదారులకు, నిర్వాహకులకు ఇబ్బందులు తప్పడం లేదు. అంగన్‌వాడీ కేంద్రాలు చాలా చోట్ల రేకుల షెడ్లు, శిథిలావస్థకు చేరిన ఇళ్లే దిక్కవుతున్నాయి. అద్దె భవనాల్లో సరైన మౌలిక వసతులు లేవు. గాలి, వెలుతురు లేదు. ఫ్యాన్లు కూడా లేవు. నీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు సైతం సక్రమంగా లేక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. వేసవి కాలం కావడం వల్ల రోజు, రోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ఉక్కపోతకు చిన్నారులు, గర్భిణులు ఇబ్బందులు పడుతున్నారు.

యాదాద్రీశుడికి లక్ష పుష్పార్చన

యాదగిరిగుట్ట రూరల్ : ఏకాదశిని పురస్కరించుకొని శనివారం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖమండపంలోని ఉత్సవ మూర్తులను అలంకరించారు. అర్చకులు, వేద పండితులు సహస్రనామాలు పఠిస్తూ స్వామి, అమ్మవార్లకు వివిధ రకాల పుష్పాలతో అర్చన గావించారు. ప్రధానాలయంలో నిత్య కంకర్యాలు కొనసాగాయి. సుప్రభాత సేవ, నిజాభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన చేపట్టారు. ముఖమండపం, ప్రాకార మండపంలో సువర్ణ పుష్పార్చన, సుదర్శననారసింహ హోమం, గజవాహన సేవ, నిత్యకళ్యాణం, బ్రహ్మోత్సవం, సాయంత్రం జోడు సేవ పూజలు చేశారు.

పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జెడ్పీ సీఈఓ

చివ్వెంల (సూర్యాపేట) : మండల కేంద్రంతో పాటు, మండల పరిధిలోని జి.తిర్మగిరిలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాలను జెడ్పీ సీఈఓ సురేష్ శనివారం పరిశీలించారు. ఈ నెల 3వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో ఆయా పాఠశాలలను సందర్శించారు. తరగతి గదులు, మౌలిక వసతులు పరిశీలించారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రానికి రావాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ రంగారావు, ఎంఈఓ గోపాల్‌రావు, హెచ్‌ఎం కళారాణి ఉన్నారు.

గొర్రెల పంపిణీకి ఏర్పాట్లు చేస్తాం

- కలెక్టర్ వెంకట్రావు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : జిల్లాలో గొర్రెల పంపిణీకి ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. రెండో విడత గొర్రెల పంపిణీ, కంటి వెలుగు, ఆరోగ్యమహిళా, పట్టణ ప్రాంతాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్లు, 58చ59,76,118జీఓలు, పోడుభూములపై శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్.. కలెక్టర్లతో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లాలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. రెండో విడతలో 17,700 మంది లబ్ధిదారుల కోసం ప్రతిపాదనలు పంపించామన్నారు. గొల్ల కుర్మ సంఘాలు, లబ్ధిదారుల వాటా సేకరణకు షెడ్యూల్ రూపొందించి అవగాహన కల్పిస్తామన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అధికారులు తనిఖీలు చేస్తున్నారని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంత కేశవ్, ఎస్. మోహన్‌రావు, రెవెన్యూ డివిజన్ అధికారులు రాజేంద్ర కుమార్, కిషోర్ కుమార్ , వెంకారెడ్డి పాల్గొన్నారు

ప్రశాంతంగా పరీక్షలు రాయాలి
సూర్యాపేటటౌన్ : ఈనెల 3వ తేదీ నుంచి 13 వరకు నిర్వహించే పదో తరగతి వార్షిక పరీక్షలను విద్యార్థులు ప్రశాంతంగా రాసుకోవాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు సూచించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై శనివారం కలెక్టర్ వెబెక్స్ ద్వారా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉదయం 8.30గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులు ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు పాల్పడవద్దన్నారు. పరీక్షలు సవ్యంగా సక్రమంగా జరగడానికి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థుల హాల్ టికెట్స్ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఉన్నాయని, సీఎస్, డీఓలు, ఇన్విజిలేటర్ల నియామకాలు పూర్తి చేసినట్టు తెలిపారు. పరీక్ష ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు. పరీక్ష కేంద్రానికి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో వైద్య బృందాలను అవసరమైన మందులతో సిద్ధంగా ఉంచాలని డీఎంహెచ్‌ఓను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలకు నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు రవాణా కోసం ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.

ఇరిగేషన్ భూముల్లో మొక్కలు నాటాలి
దురాజ్‌పల్లి (సూర్యాపేట) : జిల్లాలో ఇరిగేషన్ భూముల్లో విరివిగా మొక్కలు నాటాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్, చీఫ్ ఇంజనీర్ రమేష్‌బాబులతో కలిసి పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఇప్పటివరకు గుర్తించిన 1,706 ఎకరాల ఇరిగేషన్ భూముల్లో వచ్చే హరితహారం కార్యక్రమంలో 52లక్షల మొక్కలు నాటాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద మొక్కలు నాటాలని, గ్రీన్ బడ్జెట్ ఉపయోగించాలన్నారు. నాటిన ప్రతి మొక్క సంరక్షణ బాధ్యతను గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఆర్‌డీఓలు రాజేంద్ర కుమార్, వెంకారెడ్డి, కిషోర్ కుమార్, సీఈఓ సురేష్, డీఎఫ్‌ఓ సతీష్ కుమార్, ఇరిగేషన్ ఎస్‌ఈలు నర్సింహా రావు, నాగేశ్వర రావు, ఈఈలు సత్యనారాయణ, శ్రీనివాస్, విజయ్ కుమార్, భద్రు నాయక్, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రావు, చిత్రంలో అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

12 రకాల నిత్యావసర సరుకులు ఇవ్వాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు 12 రకాల నిత్యావసర సరుకులు, 10 కేజీల సన్న బియ్యం ఉచితంగా ఇవ్వాలని పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పీవైఎల్ జిల్లా నాయకుడు వేర్పుల పరశురామ్‌లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. 12 రకాల నిత్యావసర సరుకులు, 10 కిలోల సన్న బియ్యం, అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పీవైఎల్, పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో తలపెట్టిన ఉద్యమాలను జయప్రదం చేయాలని ముద్రించిన పోస్టర్ శనివారం జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ, ప్రజలపై పన్నుల భారం మోపుతున్నాయని ధ్వజమెత్తారు. రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం 5 కేజీల బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం 5 కేజీలు, కేంద్ర ప్రభుత్వం 5 కేజీలు మొత్తం 10 కేజీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు వంట నూనె, కందిపప్పు, పెసర పప్పు, గోధుమ పిండి, పంచదార, టీపొడి, ఉప్పు, పసుపు, కారం, చింతపండు, పల్లీలు, సబ్బులను ఉచితంగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు చంద్రకళ, ఉపాధ్యక్షురాలు సూరం రేణుక, పీవైఎల్ నాయకులు గోపి, హుస్సేన్, వీరబాబు, వాజీద్, శైలజ పాల్గొన్నారు.

మట్టపల్లి క్షేత్రంలో నిత్యకల్యాణం

మఠంపల్లి: మట్టపల్లి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణాన్ని శనివారం అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో సుప్రభాత సేవ, ప్రత్యేకార్చనలు చేశారు. అనంతరం స్వామి అమ్మవార్లకు అష్టోత్తర సహస్ర నామార్చన, కుంకుమార్చనలు చేపట్టారు. అదేవిధంగా నూతన పట్టు వస్త్రాలతో స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవ సంవాదాన్ని రక్తికట్టించారు. విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, రుత్విగ్వరనం , మధుపర్కపూజ, మాంగల్యధారణ, తలంబ్రాలు, వేదమంత్రోచ్ఛరణలతో కల్యాణతంతు ముగించారు.

టీచర్లకు ట్యాబ్‌లు

- 559 ప్రాథమిక పాఠశాలలకు 567.. 78 ప్రాథమికోన్నత పాఠశాలలకు 80 ట్యాబ్‌లు మంజూరు
- త్వరలో ఉపాధ్యాయులకు శిక్షణ
- స్కూళ్ల సమగ్ర సమాచారం నిక్షిప్తం చేయడంలో తొలగనున్న ఇబ్బందులు



సిద్ధంగా ఉన్న ట్యాబ్‌లు

చిలుకూరు : ప్రభుత్వ పాఠశాలల సమగ్ర సమాచారాన్ని ఉపాధ్యాయులు రోజూ సెల్‌ఫోన్‌తో యూడైస్ ప్లస్‌యాప్‌లో నిక్షిప్తంగా చేస్తున్నారు. దీని కోసం వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిని అధిగమించేందుకు ప్రభుత్వం స్కూళ్లకు ట్యాబ్‌లు మంజూరు చేసింది. ప్రభుత్వ బడులు కార్పొరేట్ హంగులతో కొత్త రూపు సంతరించుకుంటున్నాయి. ఇప్పటికే మన బడి లేదా మన బస్తీ పథకం ద్వారా సర్కారు పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడుతున్నాయి. 2023–24 విద్యాసంవత్సరంలో విద్యార్థులకు సరికొత్తగా యూనిఫాం కూడా అందజేసింది. తాజాగా స్కూళ్ల సమగ్ర సమాచారాన్ని పొందుపర్చడానికి ట్యాబ్‌లను సైతం మంజూరు చేసింది.

ట్యాబ్‌ల మంజూరు ఇలా..
ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు మాత్రమే ట్యాబ్‌లు మంజూరయ్యాయి. పది మంది కంటే తక్కువ విద్యార్థులు ఉన్న స్కూళ్లకు ట్యాబ్‌లు మంజూరు కాలేదు. 165 కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలకు రెండు ట్యాబ్‌లు మంజూరయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 690 ప్రాథమిక పాఠశాలలు ఉండగా 567 పాఠశాలలకు ట్యాబ్‌లు మంజూరయ్యాయి. 690 పాఠశాలల్లో జీరో విద్యార్థుల సంఖ్య ఉన్న బడులు 60 ఉన్నాయి. 10 మంది కంటే తక్కువ విద్యార్థుల ఉన్న పాఠశాలలు 71 ఉన్నాయి. 165 కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలు 8 ఉన్నాయి. ఈ లెక్కన జిల్లా వ్యాప్తంగా 559 ప్రాథమిక పాఠశాలలకు 567 ట్యాబ్‌లు మంజూరు చేసింది. అలాగే 78 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉండగా 80 ట్యాబ్‌లు మంజూరయ్యాయి. వీటిలో రెండు యూపీఎస్‌లకు మాత్రం రెండు ట్యాబ్‌ల చొప్పున మంజూరయ్యాయి.

ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తాం



జిల్లాకు ట్యాబ్‌లు వచ్చాయి. ఇవి జిల్లా కేంద్రంలో సిద్ధంగా ఉన్నాయి. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే పాఠశాలలకు పంపిణీ చేస్తాం. వీటి వినియోగంపై ఉపాధ్యాయులుకు శిక్షణ ఇస్తాం.
– శ్రావణ్ కుమార్, జిల్లా సమన్వయ అధికారి

ట్యాబ్‌ల వినియోగంపై శిక్షణ
ట్యాబ్‌ల వినియోగంపై డీఈఓ కార్యాలయ సమగ్ర శిక్షా అభియాన్ అధికారులకు త్వరలో శిక్షణ ఇవ్వనున్నారు. ఆ తరువాత జిల్లా శిక్షణ అధికారులు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. తొలిమెట్టులో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, మధ్యాహ్న భోజన పథకం, బాలబాలికల వివరాలు, మన ఊరు– మన బడి , ఉపాధ్యాయులు, విద్యార్థుల ఐఎస్‌ఎంఎస్ పోర్టల్, చైల్డ్ ఇన్ఫో ఇతర సమాచారాన్ని ట్యాబ్‌లలో నిక్షిప్తతం చేయాల్సి ఉంటుంది.

క్లుప్తంగా

ఒకరి దుర్మరణం

కోదాడరూరల్ : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ ఘటన కోదాడ పట్టణ పరిధిలోని దుర్గాపురం క్రాస్‌రోడ్ వద్ద శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్‌ఐ రామాంజనేయులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అనంతగిరి మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన భుక్య రామ(60) శుక్రవారం రాత్రి టీవీఎస్ ఎక్సెల్‌పై ఓ పనినిమిత్తం కోదాడకు వస్తున్నాడు.ఈ క్రమంలో మార్గ మధ్యలోని దుర్గాపురం క్రాస్‌రోడ్ వద్ద రోడ్డు దాటుతుండగా విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతడికి తీవ్ర గాయాలు కావడంతో తొలుత కోదాడ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మం ఆస్పత్రిక్తి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ రాత్రి మృతిచెందాడు. ప్రమాదానికి కారణమైన కారును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతుడి కుమారుడు సీతరాంనాయక్ ఫిర్యాదు మేరకు కారు డ్రైవింగ్ చేస్తున్న శాంతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఆలయంలో చోరీ

మఠంపల్లి: గుర్తుతెలియని వ్యక్తులు ఆలయంలో చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన మఠంపల్లి మండలంలోని అల్లీపురం గ్రామ సమీపంలో గల ఉప్పలమ్మ ఆలయంలో శనివారం వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చివరన ఉన్న ఉప్పల మైసమ్మ ఆలయంలోకి శుక్రవారం రాత్రి దుండగులు చొరబడ్డారు. హుండీని పగులగొట్టి రూ.5వేల నగదును అపహరించుకుపోయారు. శనివారం ఉదయం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలాన్ని పరిశీలించారు. అయితే, ఈ ఆలయంలో చోరీ జరగడం నాలుగోసారి అని స్థానికులు తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇసుక టిప్పర్‌ల పట్టివేత

కోదాడరూరల్ : ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణలోకి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు టిప్పర్‌లను కోదాడ రూరల్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. నందిగామ సమీపంలో గల నాగల్లు ఇసుక క్వారీ నుంచి అనుమతి పత్రాలు లేకుండా హైదరాబాద్‌కు అక్రమంగా ఇసుక తరలిస్తుండగా రామాపురం క్రాస్‌రోడ్ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. టిప్పర్‌లను సీజ్ చేసి డ్రైవర్, యజమానులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

యువకుడు మృతి

భువనగిరి : రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు మృతి చెందాడు. మండలంలోని బొమ్మాయిపల్లికి చెందిన కొంపల్లి శివ(19) గత నెల మార్చి 25న స్నిగ్ధ కాలనీ నుంచి వస్తుండగా కారు ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన అతడిని జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. అనంతరం అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్న శివ శనివారం మృతిచెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ కృష్ణయ్య తెలిపారు.

WANTED TRAINED TEACHERS
1) To Teach Kindergarten With Montessori Training (Female Candidates Only)
2) S.A (Maths), 3) S.G.T (Maths),
4) S.G.T (English), 5) Computer Science
6) P.E.T. (Physical Education Teacher)
Eligible candidates may apply before 15th April 2023
Date of Selection : 23-05-2023 (Sunday)
Mode of Selection : Written Test, Interview and Demonstration will be on the same day
The Correspondent
ANAND VIDYA MANDIR HIGH SCHOOL
NIRMALA HOSPITAL ROAD, SURYAPET 508213
PHONE: 88977 44885

యాదాద్రి కొండపై భక్తులకు కష్టాలు



యాదాద్రి కొండపై ఎండ వేడికి బండలపై పరుగులు తీస్తున్న భక్తులు

- ఎండవేడికి తట్టుకోలేక పరుగులు
- ఆలయ పరిసరాల్లో కానరాని ఉపశమన చర్యలు

సాక్షి, యాదాద్రి : వేసవి కాలం భానుడి భగభగలు ప్రారంభంతోనే యాదాద్రికొండపైకి వచ్చిన భక్తులు ఉరుకులు పరుగులు పెట్టక తప్పడంలేదు. దేవస్థానానికివస్తున్న వేలాది మంది భక్తులు ఎండకు తట్టుకోలేక అవస్థలు పడుతున్నారు. రాతికొండపై కృష్ణ శిలలతో నిర్మించిన నూతన దేవాలయం ప్రాంగంణం అంతా భగభగమండిపోతోంది. ఉదయం 11 గంటల నుంచే ఫ్లోరింగ్ బండల నుంచి వేడి సెగలు భక్తులను పరుగులు పెట్టిస్తున్నాయి. రూ.150 టికెట్‌తో శీఘ్ర దర్శనం కోసం క్యూలో ఉన్న భక్తులకు నిలువ నీడ లేకుండాపోయింది. ఆలయంలో శ్రీ స్వామి దర్శం పూర్తి చేసుకుని బయటకు వచ్చిన ఫ్లోరింగ్ బండలపై నడిచే భక్తుల కాళ్లు కాలుతున్నాయి. వృద్ధులు వేగంగా నడవలేక అరికాళ్లు కమిలిపోతున్నాయి. దూరంగా ఉన్న ప్రసాదాల విక్రయం వద్దగల నీడ కోసం పరుగులు తీస్తున్నారు. కొండపైన విశాలమైన స్థలం ఉన్నా కనీసం చలువ పందిళ్లు వేయకపోవడంపై భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ధాన్యం కొనుగోళ్లకు సిద్ధంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, పాల్గొన్న ఆయా శాఖల అధికారులు

- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నల్లగొండ : జిల్లాలో యాసంగి సీజన్‌లో ధాన్యం సేకరణకు ఆయా శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక రూపొందించి ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి కోరారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పౌర సరఫరాలు, మిల్లర్లు, గ్రామీణాభివృద్ధి, సహకార, వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా శాఖల అధికారులతో యాసంగి ధాన్యం సేకరణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 278 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించగా అందులో పీఏసీఎస్ 140, ఐకేపీ 138 కేంద్రాల ఏర్పాటుకు గ్రామీణాభివృద్ధి శాఖ, సహకార శాఖ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. తూకం, తేమ యంత్రాలు, గన్నీలు, ప్యాడీ క్లీనర్‌లు, టార్పాలిన్‌లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. గన్నీ బ్యాగులు పౌర సరఫరాల సంస్థ వద్ద 71 లక్షలు, మిల్లర్ల వద్ద 50 లక్షలు మొత్తం కోటీ 21 లక్షలు సిద్ధంగా ఉన్నాయన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, డీఆర్‌డీఓ కాళిందిని, జిల్లా సహకార అధికారి రాజేందర్ రెడ్డి ,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డీఎం నాగేశ్వర్‌రావు, జిల్లా వ్యవసాయ అధికారిణి సుచరిత, ఆర్‌టీఓ సురేష్‌రెడ్డి, మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీకి సన్నద్ధమవుతాం

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసే గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా గొల్ల కురుమలకు గొర్రె పంపిణీకి ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో మాట్లాడారు. గొర్రెల పంపిణీ, వివిధ పథకాలపై పలు సూచనలు చేశారు. జిల్లా నుంచి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పథకాల అమలు తీరును వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు ఖుష్బూ గుప్తా, భాస్కర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ భాగస్వామ్యం అభినందనీయం

- రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి



రెడ్‌క్రాస్ చైర్మన్, డైరెక్టర్లను సన్మానిస్తున్న నాయకులు

మోత్కూరు : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సామాజిక సేవా కార్యక్రమాల్లో టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం అందించిన సహకారం అభినందనీయమని రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. రెడ్‌క్రాస్ చైర్మన్‌గా రెండవసారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో లక్ష్మీనర్సింహారెడ్డి, డైరెక్టర్లు కె.ప్రభాకర్‌రెడ్డి, ఎస్.ఎన్.చారి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డిలను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మీనర్సింహారెడ్డి మాట్లాడుతూ యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం రెడ్‌క్రాస్ సొసైటీలకు రక్త సంబంధం లాంటిదని అన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కెనపల్లి వెంకటాచారి, స్టడీ సర్కిల్ కన్వీనర్ తొర్ర ఉప్పలయ్య, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి, పెన్షనర్స్ సంఘం జిల్లా కోశాధికారి యామగాని బుగ్గయ్య, యూటీఎఫ్ మండలాల నాయకులు మొగుళ్లపల్లి సోమయ్య, వారాల యాదగిరి, బందారపు దుర్గాప్రసాద్, దర్శనం వెంకన్న, దోర్నం వెంకన్న, సత్తయ్య, కేజీవీబీ కన్వీనర్ రేఖ, రెడ్‌క్రాస్ సంస్థ సభ్యులు చాతరాశి అంజయ్య, జె.రవికుమార్, దడిపెల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు.

యాదవ సంఘం ఆధ్వర్యంలో ..

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి జిల్లా చైర్మన్‌గా రెండవసారి మోత్కూరు నుంచి ఎన్నికైన గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డిని శనివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. యాదవ సంఘం నాయకులు జంగ శ్రీను, పురుగుల మల్లయ్య, పురుగుల వెంకన్న, వెంకటనర్సు, అవిశెట్టి స్వామి, జంగ నాగరాజు, అవిశెట్టి సోమయ్య, అవిశెట్టి వెంకన్న, పురుగుల భిక్షం, పురుగుల మల్లయ్య, లింగయ్య పాల్గొన్నారు.

కొండమడుగులోని ఫార్మా కంపెనీలో పేలుళ్లు

- ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలు



గాయపడిన కార్మికుడు

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామ పరిధి కోజీపార్క్ సమీపంలోని గ్యాస్ట్రిక్ ట్యాబ్లెట్స్ తయారయ్యే సిస్ట్రాన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో శనివారం రాత్రి ప్రమాదవశాత్తు పేలుళ్లు సంభవించాయి. పరిశ్రమలో రోజువారీగా ట్యాబ్‌లెట్స్ తయారీ పనులు జరుగుతుండగా రాత్రి ముగ్గురు కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. అలాగే పరిశ్రమ బయట కొండమడుగు గ్రామానికి చెందిన నగేష్‌తో పాటు మరో కార్మికుడు బానోతు మహేష్ వాచ్‌మెన్‌లుగా విధులు నిర్వహిస్తున్నారు. ఒక్కసారిగా పరిశ్రమలో పేలుళ్లు సంభవించాయి. పేలుళ్ల ధాటికి బయట విధులు నిర్వహిస్తున్న నగేష్, మహేష్‌లపై ఇటుకలు, రేకు ముక్కలు ఎగిరిపడడంతో గాయపడ్డారు. వారిద్దరిని హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిశ్రమలో ఉన్న ముగ్గురు కార్మికులు ప్రాణాలతో బయటపడ్డారు.

ఎయిర్ లీక్ కాకపోవడంతోనే..

ట్యాబ్‌లెట్స్ తయారీ సమయంలో రన్నింగ్‌లో ఉండే మిషనరీలకు ప్రెషర్ గ్యాస్ లీకేజీల నుంచి ఎయిర్ బయటకు వెళ్లకపోవడంతో పేలుళ్లు సంభవించిట్లు తెలుస్తోంది. కాగా ప్రమాదానికి గల కారణం గురించి పరిశ్రమ మేనేజర్‌ను అడగగా ఎయిర్ బయటకు రాకపోవడంతోనే దాని ప్రెషర్ ఎక్కువై పేలుడు జరిగి ఉంటుందని తెలిపారు. పోలీసులు విచారణ జరుపుతున్నారు.

గ్రామస్తుల ఆందోళన

ప్రమాదకరమైన పరిశ్రమలను ఎత్తివేయాలని, వీటి వలన ముప్పు పొంచి ఉందని గ్రామస్తులు పరిశ్రమ వద్ద ఆందోళన చేపట్టారు. గ్రామానికి చెందిన కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

క్యాన్సర్ బాధితుడికి కోమటిరెడ్డి ఆర్థికసాయం

- నిరుపేద యువకుడికి ఆపరేషన్ చేయించిన భువనగిరి ఎంపీ
- రూ.50వేలు అందజేత



రవీందర్ కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న కోమటిరెడ్డి వ్యక్తిగత సహాయకుడు

కనగల్: చిన వయస్సులో లోగ్రేడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న యువకుడికి ఆపరేషన్ చేయించడంతో పాటు వ్యక్తిగత సహాయకుడితో రూ.50వేల నగదు పంపి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మానవత్వం చాటుకున్నారు. కనగల్ మండల కేంద్రానికి చెందిన గుండెబోయిన రవీందర్ 29ఏళ్ల వయస్సులోనే క్యాన్సర్ బారిన పడ్డాడు. ఇతనిది నిరుపేద కుటుంబం. భార్య దివ్యాంగురాలు కాగా మూడు, ఐదు ఏండ్ల లోపు కూతుళ్లు ఉన్నారు. ఆరు నెలల నుంచి రవీందర్ లోగ్రేడ్ క్యాన్సర్‌తో బాధపడుతూ హైదరాబాద్‌లోని కోఠి కామినేని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఎంపీ ఆస్పత్రి యాజమాన్యంతో మాట్లాడి రవీందర్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని ఆపరేషన్ చేయించారు. కుటుంబసభ్యులతో మాట్లాడి రవీందర్ పూర్తిగా కోలుకునే దాకా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. సహాయం చేసిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి రవీందర్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

వరకట్న వేధింపుల కేసులో రెండు నెలల జైలు

శాలిగౌరారం: వరకట్న వేధింపుల కేసులో నిందితుడికి నకిరేకల్ జేఎఫ్‌సీఎం కోర్టు రెండు నెలల జైలుశిక్షతో పాటు రూ.500 జరిమానా విధించినట్లు ఎస్‌ఐ సతీష్ శనివారం తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన భూపతి శ్రీనివాస్ అదనపు కట్నం తీసుకురావాలని భార్యను శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేసేవాడు. ఈనేపథ్యంలో 2015 నవంబర్ 6న నిందితుడి భార్య శాలిగౌరారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో అప్పటి ఎస్‌ఐ అయోధ్య కేసు నమోదు చేశారు. పూర్తిస్థాయి విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో నకిరేకల్ జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్(జేఎఫ్‌సీఎం) కోర్టు న్యాయమూర్తి కావ్య నిందితుడికి రెండు నెలల జైలుశిక్ష, రూ.500లు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఈ కేసులో సరైన ఆధారాలు సేకరించి కోర్టుకు అందజేసి నిందితుడికి శిక్ష పడే విధంగా పనిచేసిన అప్పటి విచారణ అధికారి విశ్రాంత సీఐ అయోధ్య, ప్రస్తుత శాలిగౌరారం సీఐ రాఘవరావు, ఎస్‌ఐ సతీష్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మణ్‌నాయక్, కోర్టు కానిస్టేబుల్ సతీష్‌లను నల్లగొండ జిల్లా ఎస్పీ అపూర్వరావు అభినందించారు.

గంజాయి విక్రేత అరెస్ట్

సూర్యాపేట క్రైం : గంజాయి విక్రేతను సూర్యాపేట పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పట్టణంలోని సీతారామాపురం కాలనీకి చెందిన సాయినవీన్ కొంతకాలంగా గంజాయి విక్రయిస్తున్నాడు. సాయి నవీన్ జనవరిలో పట్టుబడిన గంజాయి ముఠాలో సభ్యుడు. అయితే పోలీసుల నుంచి మూడు నెలలుగా తప్పించుకు తిరుగుతున్నాడు. పోలీసులు శనివారం సీతారామపురం కాలనీలో సాయి నవీన్ నుంచి 250గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు. అదే విధంగా సాయి నవీన్‌ను అదుపులోకి తీసుకునే సమయంలోపట్టణానికి చెందిన ప్రముఖ వస్త్ర వ్యాపారి కుమారుడితో పాటు మరో ఇద్దరిని పోలీసులు వదిలేసినట్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ విషయాన్ని సీఐ రాజశేఖర్ కొట్టిపారేశారు.

కాంగ్రెస్ అధికారంలో వస్తేనే సమస్యలు పరిష్కారం

మిర్యాలగూడ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలన్నీ పరిష్కరిస్తామని డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న హాథ్‌సే హాథ్ జోడో యాత్ర శనివారం దామరచర్ల మండంలోని కేశవాపురం, రామోజితండా, మాస్‌తండా, దనియాలతండాలో కొనసాగింది. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, మాలి కాంతారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీను, సర్పంచ్ జనార్దన్‌నాయక్ పాల్గొన్నారు.

సంఘటితంగా పోరాడాలి

చిట్యాల : సమస్యల పరిష్కారానికి కార్మికులంతా సంఘటితంగా పోరాడాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దరిపెల్లి చంద్రం పిలుపునిచ్చారు. చిట్యాలలో శనివారం జరిగిన ఆ సంఘం జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మిక సంఘంలో కార్మికులంతా సభ్యత్వాన్ని పొందాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం వేయి కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడిగా చిట్యాల పట్టణానికి చెందిన పాల భిక్షంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి తొట్ల పరశురాములు, మంచాల గణేష్, పాల నర్సింహ, చింతకింది విజయ్ పాల్గొన్నారు.

యోగా సాధనతో ఆరోగ్యం



నల్లగొండలోని టీఎన్‌జీఓస్ భవనంలో శిక్షణ ఇస్తున్న యోగా గురు

నల్లగొండ టూటౌన్ : నిత్యం యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చని యోగా గురూజీ సంధ్య పేర్కొన్నారు. పోషణ పక్వాడలో భాగంగా శనివారం నల్లగొండ పట్టణంలోని టీఎన్‌జీఓస్ భవన్‌లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లకు యోగాసనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, నిత్యం పని ఒత్తిడితో ఉండే అవకాశం ఉన్నందున యోగా సాధన చేసి మనసు ప్రశాంతంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం యోగా గురూజీ సంధ్యను జిల్లా స్త్రీ సంక్షేమ శాఖ అధికారి సుభద్ర ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీడీపీఓ నిర్మల, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Real Estate

PLOT FOR SALE

■ 159 గజాలు డీటీసీపీ ప్లాట్ నల్గొండ తిప్పర్తి హైవేకి ఆనుకొని అమ్మకానికి కలదు. ఫోన్: 7799921333 [WB-58935]

■ నల్లగొండ పట్టణం క్రాంతినగర్ కాలనీలో గల 153 చ॥గజాల దక్షిణ ఫేస్ గల ప్లాటు అమ్మబడును. నో బ్రోకర్స్ డైరెక్ట్ సంప్ర॥ 9666519334 [Y-784327]

HOUSE FOR SALE

■ నల్గొండ పట్టణం MLG రోడ్డు అల్కాపురి కాలనీలో సౌత్ ఫేస్ న్యూ కన్‌స్ట్రక్షన్ అన్ని వసతులు గల ఇల్లు అమ్మబడును. బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. ఫోన్ : 7396781479, 9440184054 [H-781556]

FOR SALE

■ నల్లగొండ పట్టణం Hyd రోడ్ పాత RTO ఆఫీస్ దగ్గర 325 చ॥ తూర్పు ఫేస్ & NG కాలేజ్ వెనుక శ్రీనగర్ కాలనీలో 200 చ॥ దక్షిణం ఫేస్ & రాక్‌హిల్స్ కాలనీలో 250 చ॥ దక్షిణం & పడమర ఫేస్ గల 3 ప్లాట్లు అమ్మబడును. సంప్ర॥ 9010906000 [Y-784329]

Wanted

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం॥ 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-795295]

■ దామరచర్ల, యాదాద్రి, థర్మల్ ప్లాంట్ పహార్‌పూర్ కూలింగ్ టవర్స్ వర్కర్స్ కావలెను. హెల్పర్స్, కార్పెంటర్స్, రాడ్‌బెండర్స్ కావలెను. సంప్ర॥ 7799542599, 8469582855 [Y-784210]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం, జీ: 18K ఎజెంట్ కమీషన్ 6K. ఫోన్ : 9848571888. [H-793404]

■ అతి తక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి కొత్తరికార్డ్స్ వ్రాసినందుకు వారంవారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ చేయండి. 77308 99503 [G-536]

■ ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు జీతం మరిన్ని వివరాలకై. 90004 08325 [G-795298]

■MEGA GROUP MAN POWER & Security సంస్థ విస్తరణలో భాగంగా AP & TS లో జిల్లాల వారీగా ఈ ఫీల్డ్‌లో అనుభవమున్న వారికి ఫ్రాంచైజ్ ఇవ్వబడును. (పెట్టుబడి లేదు). సెల్ : 70326 10569, 70931 25169. [NA-5468]

■ Wanted Teachers (CBSE), NEET & JEE Faculty, Sal: 12-15 Lakhs, Exp. Candidates, Send C.V. info@dheeranchinnamalaischool.ac.in, Dheeran Chinnamalai School & Academy, Krishnagiri (Dist),Tamilnadu, 9442882228. [T-1201063]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నకిరేకల్: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

నకిరేకల్: ఔషధాలు, టోల్‌గేట్ల వద్ద చార్జీల పెంపును నిరసిస్తూ శనివారం నకిరేకల్‌లో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు అంబటి చిరంజీవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయలను కార్పొరేట్ బహుళ జాతి సంస్థలకు రాయితీలిస్తూ పేద ప్రజలపై పన్నుల భారం మోపడం తగదన్నారు. ఔషధాల రేట్లను 12 శాతానికి పెంచడం దారుణమన్నారు. పెంచిన రేట్లను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు చెరుకు సైదులు, బుడిగె శ్రీను, పసుపులేటి సోమయ్య, బొడ్డు శ్రీను, శేఖర్, అంబటి నవీన్, రాములు, కొప్పుల ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

కూతుళ్లు భరోసా ఇచ్చినా..

- కుటుంబాన్ని ఇబ్బంది పెట్టలేక ఆర్‌ఎంపీ బలవన్మరణం
- ఆర్థిక ఇబ్బందులే కారణం
- మృతుడు అర్వపల్లి వాసి



జమాలుద్దీన్(ఫైల్)

తొర్రూరు: 'నాన్నా.. మేము ఉద్యోగాలు చేసి అప్పులు తీరుస్తాం. మీరేమీ బాధపడొద్దు. ఎటువంటి అఘాయిత్యం చేసుకోవద్దు' అని ఇద్దరు కూతుళ్లు భరోసా ఇచ్చారు. అయినా అతని మనస్సు వినలేదు. అప్పులతో కుటుంబాన్ని ఇబ్బంది పెట్టొద్దని భావించిన ఓ ఆర్‌ఎంపీ బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో శనివారం చోటుచేసుకుంది. అదనపు ఎస్సై లింగారెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా అర్వపల్లికి చెందిన ఎండీ జమాలుద్దీన్ (46) కొన్నేళ్ల క్రితం తొర్రూరుకు వచ్చి స్థిరపడ్డాడు. పట్టణంతో పాటు మండలంలోని చింతలపల్లి గ్రామంలో ఆర్‌ఎంపీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. అతనికి ఇద్దరు కుమార్తెలు మదీనా, రిజ్వానా ఉన్నారు. మదీనా డిగ్రీ పూర్తికాగా, రిజ్వానా ఇటీవల ఇంటర్ సెకండియర్ పరీక్షలు రాసింది. వారి విద్య, ఇంటి అవసరాల నిమిత్తం రూ.15లక్షల మేర అప్పులు చేశాడు. అప్పులు ఇచ్చిన వారు డబ్బుల కోసం ఒత్తిడి చేస్తుండడంతో తీవ్ర ఆవేదనకు లోనయ్యాడు. అప్పులు తీర్చేమార్గం కనిపించకపోవడంతో చావే శరణ్యమని తలచాడు. కుటుంబంతో సైతం పలు మార్లు ఈ విషయంపై తన ఆవేదనను వెల్లిబుచ్చగా తాము ఉద్యోగాలు చేసి అప్పులు తీరుస్తామని కూతుళ్లు భరోసానిచ్చారు. తీసుకున్న అప్పు, వడ్డీలు కట్టలేనని భావించి, కుటుంబాన్ని ఇబ్బందిపెట్టడం ఇష్టం లేక ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లోనుంచి బయటికి వచ్చిన జమాలుద్దీన్ అర్ధరాత్రి వరకు కూడా తిరిగి రాలేదు. భార్య ఫోన్‌కు ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు మెసేజ్ చేశాడు. ఆందోళన చెందిన భార్య పలుమార్లు ఫోన్ చేసినా స్పందించలేదు. కుటుంబ సభ్యులు వెతకగా శనివారం ఉదయం స్థానిక వ్యవసాయ మార్కెట్ సమీపంలో విగత జీవిగా కనిపించాడు. మృతుడు పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మృతుడికి భార్య గౌసియా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మహబూబాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

వేసవిలో పశువుల యాజమాన్యం కీలకం

- నడిగూడెం మండల పశువైద్యాధికారి డాక్టర్ అఖిల సూచనలు



వల్లాపురంలో ఆవుల మంద



నడిగూడెం : ఇప్పటికే వేసవి కాలం ప్రారంభమైంది. ఈ మూడు నెలలు పశువుల పెంపకంలో యాజమాన్య పద్ధతులు పాటించి, ఆయా సీజన్‌లలో ఎదురయ్యే ప్రతికూల వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పశుపోషణ, పాడి అభివృద్ధికి పలు జాగ్రత్తలు తీసుకోవాలని నడిగూడెం మండల పశువైద్యాధికారి డాక్టర్.బి.అఖిల చెబుతున్న సలహాలు, సూచనలు ఆమె మాటల్లోనే......

పాటించాల్సిన మెళకువలు

ఎండుగడ్డిని రాత్రి లేదా చల్లని వేళల్లో వేయాలి. వేడి ఎక్కువగా ఉన్నప్పుడు వేస్తే గడ్డిని జీర్ణం చేసుకొనే ప్రక్రియలో పశువుల ఒత్తిడికి గురై ఆయాస పడతాయి. సాధారణంగా వేసవిలో ఘనరూపంలో మేతను మామూలుకన్నా తక్కువగా తీసుకుంటాయి. అందువల్ల ఎక్కువ పోషక విలువలున్న మేతను సమీకృత దాణా ఇవ్వాలి. వేసవిలో పచ్చి మేత లభించేలా ముందస్తు చర్యలు చేపట్టాలి. లేదంటే మొలక గడ్డి రూపంలో ఉండేలా చేసుకోవాలి.వేసవిలో ఖనిజ లవణాల అవసరం ఎక్కువగా ఉంటుంది. రోజూ 60గ్రాముల ఖనిజ లవణ మిశ్రమాన్ని అందించాలి. వరి గడ్డిని మేతగా వాడే వారు అందులో పోషక విలువలు కలిపేలా చర్యలు తీసుకోవాలి. పచ్చిమేతలను, ఎండుగడ్డిని ముక్కలుగా చేసి మేపడం వలన గడ్డి వృథాకాకుండా నివారించవచ్చు. అయోడైజ్డ్ ఉప్పును దాణాతో పాటు ఇవ్వాలి. పాడి పశువులకు వేసవిలో చల్లటి శుభ్రమైన తాగునీరు ఎక్కువసార్లు ఇవ్వడం వలన వేడిని తగ్గించవచ్చు. అందుబాటులో ఉంటే పశువులను రోజుకు రెండు మూడు సార్లు కడిగితే మేలు.

వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశమున్నది. వేసవిలో పశువులు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. సాధారణంగా సంకర జాతి, జెర్సీ రకాల ఆవులు 37 డిగ్రీల ఉష్ణోగ్రతకే ఇబ్బందులు పడతాయి. శరీర ఉష్ణోగ్రత పెరిగి వేడిని అదుపులో ఉంచుకోవడానికి నోటి ద్వారా శ్వాసతీసుకుంటూ ఆయాస పడతాయి. ఈ సమయంలో మేత కూడా తక్కువగా తీసుకుంటాయి. దీని వలన పాల దిగుబడి కూడా తగ్గుతుంది. నల్లరంగు ఉండే గేదెలు ఎండ వేడికి మరింత ఇబ్బంది పడతాయి. వడదెబ్బకు గురికావడం, జ్వరం రావడం లేదా శరీరంలో నీటి శాతం తగ్గిపోయి, మరణాలు సంభవించే ప్రమాదం ఉంటుంది.

ముందు జాగ్రత్తలు తప్పనిసరి

వేసవిలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశమున్నది. ఒక వేళ ఆవులకు, గేదెలకు అగ్ని ప్రమాదంలో చిన్న చిన్న దెబ్బలు తగిలినా ప్రమాదమే. అలా జరిగిన రెండు మూడు రోజుల్లోనే చనిపోయే అవకాశాలు ఎక్కువ. పశువులు ఉండే పాకలు, ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలను నియంత్రించే ఏర్పాట్లు చేసుకోవాలి. పాక కాస్తంతా ఎత్తుగా ఉంటే వేడి తక్కువగా ఉంటుంది.తాటాకులు, భోద లాంటి వాటితో పాకకు కప్పి అప్పుడప్పుడు నీటితో తడపాలి. వేడి ఉక్కబోత ఎక్కువగా ఉన్నప్పుడు చల్లని నీడనిచ్చే చెట్ల క్రిందే పాకలు వేయాలి. చల్లని చెట్ల కిందనే పశువులను కట్టేయాలి.ఉష్ణోగ్రతను ఎంత తగ్గిస్తే అంత మేతను పశువుల తింటాయి. వడదెబ్బ తగిలితే పశువైద్యులను వెంటనే సంప్రదించాలి.